మార్పు కోసం ...
# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL




ప్రచురణ: అనంతపురం సంపుటి:13 సంచిక : 230 శుక్రవారం 16.02.2024 పేజీలు 4 వెల 2.00 సర్క్యులేటెడ్ బై . విజయవాడ. అనంతపురం. కర్నూలు. కడప. సత్యసాయి. అన్నమయ్య రాయచోటి. చిత్తూరు. తిరుపతి. నంద్యాల.


# రాష్ట్రంలో పాలనకు వాలంటీర్లే సాక్ష్యం

రాష్ట్రంలో చాలా మార్పు కనిపిస్తోంది

వాలంటీర్ల సేవలను ప్రశంసించిన సీఎం జగన్

**అమరావతి,ఫిబ్రవరి14(మరో ఉదయం):**

సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల ప్రజల గుమ్మం ముందుకు తీసుకెళ్తు.. సేవలందిస్తున్న వలంటీర్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గురువారం నగదు పురస్కారాలతో సత్కరించింది. గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ వాలంటీర్ల సేవలను ప్రశంసించారు. గత నాలుగున్నర సంవత్సరాలుగ వారు చేస్తున్న సేవలను అభినందించారు. రాష్ట్రంలో చాలా మార్పు కనిపిస్తోందని సీఎం జగన్ పేర్కొన్నారు. తన పాలనకు వాలంటీర్లే సాక్ష్యం అన్నారు. వారంత మరో రెండు నెలలు కష్టపడాలని కోరారు. తన పాలనలో ప్రతి ఎన్నికలకు విజయం వాలంటీర్లే కావాలని చెప్పారు. జన్మభూమి కమిటీలు దోపిడీ కోసం పుడితే.. వాలంటీర్లు వ్యవస్థ ప్రజలకు సేవ చేసేందుకే పుట్టిందన్నారు. నేడు ప్రతి పథకం, ఇంటింటికి అందుతున్నాయి అంటే అందుకు కారణం వాలంటీర్లే అన్నారు. ఇదేవిధంగా మరో 15 ఏళ్ల అధికారంలో ఉంటే ఆంధ్రరాష్ట్రంలో పేద వాడి భవిష్యత్తు మారుతుందని హామీ ఇచ్చారు. చంద్రబాబు హైదరాబాద్‌లో ఉంటూ.. ఇతర రాష్ట్రాల హామీలను కలిపి కిచిడి చేసి ఒక మేనిఫెస్టో తయరు చేస్తారని ఎద్దేవా చేశారు. ప్రజల కష్టలకు సమాధనంగా తమ మేనిఫెస్టో ఉంటుందన్నారు. గతంలో ఏ మంచి చేయని చంద్రబాబు ఇప్పుడు రూ.1.26లక్షల కోట్లు ఇస్తాను అని చెప్పడం మరో మోసం అన్నారు. చంద్రబాలు కలిసిన ఇతర పార్టీల కూటమిని ఎదుర్కొనేందుకు అందరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పేద వాడి భవిష్యత్తు మారాలంటే మళ్లీ వైసీపీతోనే సాధ్యం అని జగన్ అన్నారు.




# అడ్డగోలు ఇసుక దోపిడీ

వైసీపీ అక్రమాలకు అడ్డూఅదుపు లేదు

ఇసుక దోపిడీని ప్రశ్నిస్తే దాడి చేస్తారా..?

వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బాబు

**అమరావతి,ఫిబ్రవరి14(మరో ఉదయం):**



విలేకరి పరమేశ్వరరావుపై ఇసుక దొంగలు చేసిన దాడిని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఖండించారు. అడ్డగోలు ఇసుక దోపిడీని వెలుగులోకి తెస్తే ప్రాణాలు తీస్తారా? అని ఆయన ప్రశ్నించారు. వైఎస్ జగన్ సీఎం అయిన నాటి నుంచి వైసీపీ అక్రమాలకు అడ్డూఅదుపులూ లేకుండా పోయిందన్నారు. వారి అక్రమాలను ఎండగడుతున్న మీడియా ప్రతినిధులపై దాడులకు దిగుతున్నారని ఆయన మండిపడ్డారు. పరమేశ్వరరావుపై దాడి చేసిన గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు జరగుతున్నాయని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖలు ఎన్జీటీకి నివేదికలు ఇచ్చాయన్నారు. ఇంత జరగుతున్నా కలెక్టర్లు కూడా పట్టనట్లు వ్యవహరించడం దారుణమని ఆయన ధ్వజమెత్తారు. అధికార వైసీపీ నేతల ఇసుక మాఫియాపై భవిష్యత్తులో చర్యలు తప్పవని చంద్రబాబు హెచ్చరించారు.

# అధికార యంత్రాంగం కూడా అక్రమాలపై మౌనంగా ఉండడం బాధాకరం

రాష్ట్రంలో ఇసుక తవ్వకంతో పాటు ఇతర అక్రమాలకు అడ్డుకట్టవేయడం లేదని జనసేనాని మండిపాటు

అక్రమాలకు సంబంధించిన కేసుల్లో అధికారులు కూడా బాధ్యులవుతారని హెచ్చరిక

జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలకు ఇసుక అక్రమాలపై అవగాహన కల్పించిన పవన్ కల్యాణ్



రాష్ట్రంలో ఇసుక తవ్వకంతో పాటు ఇతర అక్రమాలకు అడ్డుకట్ట వేయకుండా అధికార యంత్రాంగం కూడా మౌనంగా ఉండిపోవడం బాధాకరమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అక్రమాలకు సంబంధించిన కేసుల్లో అధికారులు కూడా బాధ్యులు అవుతారని ఆయన హెచ్చరించారు. అధికారంలోకి రాగానే ఇసుక దోపిడీ కోసం భవన నిర్మాణ కార్మికులను వైసీపీ నేతలు రోడ్డున పడేశారని పవన్ ఆరోపించారు. వైసీపీ పాలకులకు ప్రజా క్షేమం ఏనాడూ పట్టలేదన్నారు. విలేకరి పరమేశ్వరరావుపై దాడి అప్రజాస్వామికమని పవన్ కల్యాణ్ ఖండించారు. ఈ దాడిని అందరూ ఖండించాలని ఆయన అన్నారు.మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యనేతలతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో మద్యం, ఇసుక, గనుల అక్రమార్జనతో వైసీపీ వచ్చే ఎన్నికలకు సిద్ధమవుతోందని విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు రాష్ట్రంలో పర్యావరణాన్ని చెరపట్టి ఇసుకను దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా పరిధిలోని కృష్ణా నదిలో ఇసుక అక్రమ తవ్వకం కారణంగా గుంతలు ఏర్పడ్డాయని, ఆ గుంతల్లో పడి సుమారు 26 మంది మృత్యువాతపడ్డారని పవన్ ఆరోపించారు. ఈ మేరకు ఇసుక అక్రమ తవ్వకాలపై రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఆదేశాలు, నదీ తీరంలో యంత్రాలతో ఇసుక దోపిడీపై నేతలకు పవన్ అవగాహన కల్పించారు.

# ఇది ప్రజాప్రభుత్వం..

ప్రజలకు సేవచేయడమే మా లక్ష్యం

తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయి

అసమానతలు తొలగించేదుకు బడ్జెట్ ద్వారా కృషి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,ఫిబ్రవరి14(మరో ఉదయం):**



తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు తొలగించేదుకు బడ్జెట్ ద్వారా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని.. ప్రజలకు సేవచేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సామాజిక సమానత్వంలో భాగంగా బడ్జెట్‌లో కేటాయింపు చేశామని ఆయన తెలిపారు. గతంలో ఏటా బడ్జెట్‌ను 20 శాతం పెంచుకుంటూ పోయారన్నారు.గత ప్రభుత్వం రాజస్థాన్‌లో బడ్జెట్ కంటే అధికంగా ఖర్చు పెట్టారని ఆయన తెలిపారు. రాజస్థాన్‌లో రూ.2.5 లక్షల కోట్లు బడ్జెట్ పెడితే గత ప్రభుత్వం రూ.2.9 లక్షల కోట్లు ఖర్చు పెట్టారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గతంలో మాదిరిగా 20 శాతం అధికంగా బడ్జెట్ పెడితే ప్రమాదంగా మారుతుందన్నారు. రాష్ట్రంపై ప్రస్తుతం మొత్తం రూ. 7.11 లక్షల కోట్ల అప్పుల భారం ఉందన్నారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు పూర్తి చేస్తామని భట్టివిక్రమార్క హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా 16 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం పూర్తిగా అభద్దాలతో బడ్జెట్ ను ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయని ప్రజలు భావించారని భట్టివిక్రమార్క అన్నారు. కానీ గత పాలకులు హామీలు అమలు చేయకపోవడం వల్ల అలాగే ఉండిపోవాల్సి వచ్చిందన్నారు.

# మే 17వ తేదీన పాలిసెట్ రాతపరీక్ష

టీఎస్ పాలిసెట్-2024 నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్,ఫిబ్రవరి14 (మరో ఉదయం):**

టీఎస్ పాలిసెట్-2024 నోటిఫికేషన్ విడుదలైంది. 2024-25 విద్యాసంవత్సరానికి గానూ ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్, టెక్నాలజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు లేదా ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పాలిసెట్ రాతపరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ గురువారం నుంచి ప్రారంభమైంది. దరఖాస్తులకు చివరి తేదీ ఏప్రిల్ 22. ఎస్సీ, ఎస్టీలు రూ. 250, ఇతరులు రూ. 500 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. రూ. 100 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 24 లోపు, రూ. 300 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 26వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవచ్చు. మే 17వ తేదీన పాలిసెట్ రాతపరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష నిర్వహించిన 12 రోజులకు ఫలితాలను వెల్లడించనున్నారు.

# సందేశ్‌ఖలీ అల్లర్లకు ఆర్ఎస్ఎస్ కారణం

## సందేశ్‌ఖలీపై టీఎంసీ చీఫ్, సీఎం మమతా బెనర్జీ

**సందేశ్‌ఖలీ,ఫిబ్రవరి14(మరో ఉదయం):**

సందేశ్‌ఖలీపై టీఎంసీ చీఫ్, సీఎం మమతా బెనర్జీ స్పందించారు. ఆ ప్రాంతంలో అశాంతికి ఆర్ఎస్ఎస్ కారణమని దుయ్యబట్టారు. బీజేపీ లక్ష్యం కేవలం టీఎంసీ లీడర్లే అని అన్నారు. ఈ కేసులో నిందితులుగా తేలితే తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. నేను ఎవరికీ అన్యాయం జరగనివ్వనని ఆమె అన్నారు. సందేశ్‌ఖలీకి తమ ప్రభుత్వం మహిళా కమిషన్‌ని పంపిందని, పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశామని, 17 మందిని అరెస్ట్ చేసినట్లు ఆమె వెల్లడించారు. షేక్ షాజహాన్ అకృత్యాలకు నిరసనగా వరసగా ఏడో రోజు సందేశ్‌ఖలీలో ఆందోళనలు మిన్నంటాయి. బుధవారం బీజేపీ చీఫ్ మజుందార్ మహిళలకు సంఘీభావం ప్రకటించారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర తోపులాటలో ఆయనకు గాయాలయ్యాయి. షాజహాన్, అతని అనుచరులు బలవంతగా ప్రజల భూముల్ని స్వాధీనం చేసుకుని, మహిళలను లైంగికంగా వేధించారని ఆరోపించారు. రేషన్ కుంభకోణంలో ఈడీ దర్యాప్తు సందర్భంగా అధికారులపై జనవరి 5న షేక్ షాజహాన్ అతని గుండాలు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటన తర్వాత నుంచి అతను పరారీలో ఉన్నాడు. బంగ్లాదేశ్ పారిపోయాడని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇతనికి రాష్ట్రంలోని టీఎంసీ ప్రభుత్వం, సీఎం మమతా మద్దతు ఇస్తోందని బీజేపీ ఆరోపించారు. ఇదిలా ఉంటే, పశ్చిమ బెంగాల్ సందేశ్‌ఖలీ అట్టుడుకుతోంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నేత షేక్ షాజహాన్, అతని అనుచరులు చేసిన అఘాయిత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన వీరిపై అక్కడి మహిళలు చీపుళ్లు, కర్రలతో ఎదురుతిరిగారు. దీంతో ఒక్కసారిగా ఈ చిన్న గ్రామం జాతీయ వార్తల్లో ప్రధానాంశంగా మారింది. మహిళలు, యువకులు చేస్తున్న ఈ ఆందోళనలకు ప్రధాన ప్రతిపక్షం బీజేపీ మద్దతు ఇచ్చింది. బీజేపీ చీఫ్ మజుందార్, ఇతర నేతలు టీఎంసీ గుండాలను అరెస్ట్ యాలని డిమాండ్ చేస్తూ ఆందోళనల్లో పాల్గొంటున్నారు.



# వేరుశనగ రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

కనీస మద్దతు ధర కల్పించాలి: ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,ఫిబ్రవరి14(మరో ఉదయం):**

వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఆ పంటకు కనీస మద్ధతు ధర కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. గురువారం కౌన్సిల్‌లో ఈ అంశాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీఎం సొంత జిల్లా అయిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న జడ్చర్ల, అచ్చంపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్లలో వేరశనగ రైతులు తీవ్ర ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఆ పంటకు క్వింటాలుకు రూ.6377 కనీస మద్ధతు ధర ఉండగా..వ్యాపారస్తులు సిండికేట్ అయ్యి రూ.5 వేలలోపు కొనుగోలు చేస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. రైతులను వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పంటలకు కనీస మద్ధతు ధర కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. వేరుశనగ పంటకే కాకుండా అన్ని పంటలకు కనీస మద్ధతు ధర కంటే తక్కువ ధర ఉంటే రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, కాబట్టి కనీస మద్ధతు ధర కల్పిస్తారా లేదా బోనస్ ఇస్తారా అన్న విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. మరోవైపు చివాలయం ప్రాంగణం లో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ అంశాన్ని సభలో లేవనెత్తడానికి శాసనమండలి చైర్మన్ అనుమతి కోరారు. సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరికాదన్నారు.

మార్పు కోసం ... మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## ప్రేమ పోరాటాలు ఇంకెన్నాళ్లు?



ఆర్థిక సంస్కరణల అనంతరం ప్రపంచం ఒక గ్రామంగా మారింది. ఫలితంగా భారతీయ సమాజం అనేక మార్పులను స్వీకరించింది. కానీ ఒక్క ప్రేమికుల విషయంలోనే మన సమాజ నైజం మారలేదు. దీనికి కారణం పాతుకుపోయిన కుల వ్యవస్థ. ఇది కేవలం మన దేశంలో మాత్రమే ఉంది. ఏ కులంలో పుట్టినవాడు ఆ కులంలోనే వివాహం చేసుకోవాలి. ఈ దుర్మార్గం ఒక్క మన దేశంలోనే ఉంది. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అని తేడా లేకుండా మనుస్మృతి మానసిక చట్టాలను

అమలు చేస్తున్నారు. దీంతో కులం భారతదేశంలో క్యాన్సర్ కంటే ప్రమాద కరమైన జబ్బుగా మారింది. కులం కట్టుబాట్లను తొలగించడానికి దేశంలో అనేక ఆలోచనలు, ప్రణాళికలు రూపొందించబడ్డాయి. కుల నిర్మూలన జరగాలని కలలుకన్న వారి ఆశయాలు నేటికీ నెరవేరలేదు. జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కమ్యూనిస్టులు, నాస్తికవాదులు?కుల నిర్మూలనకు అనేక త్యాగాలు చేశారు. కుల వ్యవస్థ కొనసాగింపు వివాహ వ్యవస్థలోనే దాగి ఉందని గ్రహించారు. కుల నిర్మూలన జరగాలని భారత రాజ్యాంగం నిర్దేశిరచుకున్నది. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు ఓ మెట్టులాగా ఉంటాయని భావించింది. కులాంతర వివాహాలను చేసుకున్న వారిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం కొన్ని పారితోషకాలు కూడా ఇస్తున్నది. అందుకే ఆ రోజుల్లోనే జ్యోతిబా పూలే పూజారి లేని అభ్యుదయ వివాహాలను పూలదండలు మార్చడం ద్వారా జరిపించారు. వారి అడుగుజాడల్లో నేటి పౌర సమాజం అభ్యుదయ వివాహాలను ప్రోత్సహించే సామాజిక బాధ్యతను గుర్తించాల్సిన అవసరం ఉంది. వివాహానికి 21 ఏళ్లు నిండిన యువకుడు, 18 ఏళ్లు నిండిన యువతి ఉంటే చాలు. కులమేదైనా, మతమేదైనా, ప్రాంతమేదైనా, భాష వేరైనా, దేశం వేరైనా ప్రేమించుకొని జీవిత భాగస్వాములుగా వుండే హక్కును రాజ్యాంగం కల్పించింది. వివాహానికి ముందు చూడాల్సింది కులం, మతం కాదు. ఆస్తులు అంతస్తులు అంతకన్నా కాదు. కట్నాలు, డబ్బులు అవసరమే లేదు, గుణం గొప్పదై ఉండాలి. మతం కంటే మానవత్వం ఉండాలి. మ్లలె పువ్వు లాంటి మనసు, కష్టసుఖాల్లో ఒకరికొకరు కంటికి రెప్పలా కాపాడుకోగలరా అనే ఆత్మవిశ్వాసం ఉండాలి. జీవిత కాలం కలిసి ఉండడానికి జీవనోపాధి తప్పనిసరి. రెండు మనసులు కలిసి మానసిక ఐక్యత సాధించిన వ్యక్తులు కేవలం కులం కారణంగా దూరం కాకూడదు. పరస్పరం చర్చించుకుని వాటిపై అంగీకారం కుదిరితే ఆదర్శ వివాహం చేసుకోవడానికి అభ్యంతరం ఉండకూడదు. ఏ అర్హతలు లేకపోయినా పర్వాలేదు కానీ, మా కులం వాడైతే చాలు. అది బాల్యవివాహమైనా లక్షల రూపాయల కట్నాలు పోసైనా, మా కులం వాడికే ఇచ్చి వివాహం చేస్తాను. మా కులం కానీవాడిని ప్రేమిస్తే ఊరుకోం, అవసరమైతే కన్నబిడ్డనైనా కడతేరుస్తాం అనే వారున్న సమాజమిది. తమ కూతురు తక్కువ కులం వాడిని ప్రేమించి పెళ్లి చేసుకున్నదని, తన అల్లుడిని సుపారీ ఇచ్చి నరికి చంపుతున్నటువంటి ఉదంతాలను కళ్లారా చూస్తున్నాం. ప్రేమికులపై ఎందుకింత కుల, మత విద్వేషాలు? నేడు దేశంలో కుల దురహంకార హత్యలు పెరిగిపోయాయి. ఆధిపత్య కులరక్కసి విషపు నాగులాగా బసలు కొడుతున్నప్పుడు కుల దురహంకార హత్యలు పెచ్చరిల్లుతున్నాయి. సమాజాభివృద్ధిని కాంక్షించే సామాజిక ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు అభ్యుదయ వివాహాలకు అండగా నిలుస్తున్నప్పటికీ మెజారిటీ సమాజం మనువాద కుల సంస్కృతి అడ్డుగోడల్ని ఛేదించలేకపోతున్నది. ఇది మారాల్సిన అవసరం ఉన్నది.

రాజకీయ పార్టీలు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. ప్రేమించుకున్న వారిని చేరదీసి ఆదర్శ వివాహాలను జరిపించాలి. కుల, మతాంతర పెళ్లిళ్లను ప్రోత్సహించడం కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి. కుల దురహంకారుల పంచన చేరి ప్రేమికులను దూరం చేయరాదు. కుల దురహంకార హత్యలు, దాడుల తర్వాత ప్రేమికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోలీస్ స్టేషన్లకు వెళ్లి తమకు రక్షణ కల్పించాలని దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. వారికి రక్షణ కల్పించాలి. వారి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యత నివ్వాలి. ఇంటి స్థలం ఇచ్చి ఇల్లునిర్మించి ఇవ్వాలి. వారి పిల్లల చదువులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. అనేక జీవోలు ఉన్నప్పటికీ అవేవీ అమలుకు నోచుకోవటం లేదు. రాజస్థాన్ ప్రభుత్వం కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ చట్టం చేస్తూ అసెంబ్లీ తీర్మానించింది. మన తెలుగు రాష్ట్రాలలోనూ అసెంబ్లీ చట్టం చేయాలి. పోలీసు వైఖరిలో కూడా తీవ్రమైన మార్పులు రావాల్సి ఉంది. కేవలం వయసు మాత్రమే గీటురాయిగా పరిగణించి అలాంటి వివాహాలను పోలీస్ స్టేషన్‌లోనే జరిపించి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలి. దాడులకు, దౌర్జన్యాలకు చోటు లేకుండా కుల దురహంకార హత్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజ అభ్యుదయం కాంక్షించే అన్ని రాజకీయ పార్టీలు వారి పార్టీలో ప్రతి ఏటా ఎన్ని కులాంతర వివాహాలు జరిపించారో శ్వేతపత్రం విడుదల చేయాలి. అభ్యుదయ వివాహాలు మన దేశ భవిష్యత్తుకు దోహదం చేస్తాయి. కులరహిత భారత్‌గా రూపుదిద్దుకోవటానికి మొట్టమొదటి మెట్టుగా ఉంటాయి. కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన, పౌర సమాజంపైనా ఉంది.

## జగన్ అవినీతిపై సీబీఐ విచారణకు ఆదేశించండి

### హైకోర్టులో రఘురామ పిటిషన్

**అమరావతి,ఫిబ్రవరి14(మరో ఉదయం):**

సీఎం జగన్ తన అనుయాయులకు లబ్ధి చేకూర్చేలా నిర్ణయాలు తీసుకున్నారని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని ఎంపీ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. జగన్ అవినీతికి పాల్పడ్డారని, సీబీఐ కేసులో తనతోపాటు ఉన్నవారికి మేలు జరిగేలా వ్యవహరించారని పిటిషనర్ తరఫు న్యాయవాది ఉన్నం మురళీధర్ వాదనలు వినిపించారు. పిటిషనర్‌పై క్రిమినల్ కేసులు ఉన్న విషయం చెప్పలేదని ప్రభుత్వం తరఫున ఏజీ వాదనలు వినిపించారు. పిటిషనర్, సీఎంకు మధ్య విభేదాలు ఉన్నాయని, పిల్ వేసేందుకు అనర్హుడని పేర్కొన్నారు. తదుపరి విచారణను న్యాయస్థానం మార్చి 4కి వాయిదా వేసింది.

## రాష్ట్రంలో పర్యావరణాన్ని చెరపట్టారు

### మద్యం, ఇసుక అక్రమార్జనతోనే ఎన్నికలకు వైకాపా

### జనసేన అధినేత పవన్‌కల్యాణ్

**అమరావతి,ఫిబ్రవరి14(మరో ఉదయం):**

మద్యం, ఇసుక, గనుల అక్రమార్జన సొమ్ముతో వైకాపా ఎన్నికలకు సిద్ధమైందని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. ఇసుక అక్రమ తవ్వకాలపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు, నదీ తీరంలో భారీ యంత్రాలతో చేస్తున్న దోపిడీపై నేతలకు పవన్ వివరించారు. గుంటూరు జిల్లా పరిధిలోని కృష్ణా నదిలో అడ్డగోలుగా తవ్వేయడం వల్లే ఆ గుంతల్లో పడి సుమారు 26 మంది దుర్మరణం చెందారని చెప్పారు. రాష్ట్రంలో పర్యావరణాన్ని చెరపట్టి ఇసుకను దోచేస్తున్నారని మండిపడ్డారు. అధికార యంత్రాంగం కూడా అక్రమాలకు అడ్డు చెప్పకుండా మౌనంగా ఉండిపోవటం బాధాకరమన్నారు. అధికారులు కూడా ఇందుకు సంబంధించిన కేసుల్లో బాధ్యులవుతారని హెచ్చరించారు. వైకాపా పాలకులకు ప్రజా క్షేమం ఏనాడూ పట్టలేదని.. వారు అధికారంలోకి రాగానే ఇసుక దోపిడీ కోసం భవన నిర్మాణ కార్మికుల్ని రోడ్డునపడేశారని గుర్తు చేశారు. విలేకరి పరమేశ్వరరావుపై దాడి అప్రజాస్వామికమన్న పవన్.. ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు.

## కూకట్పల్లి డివిజన్ ఏసిపి కాపుగంటి శ్రీనివాసరావుకి అభినందన వెల్లువ...

**మరో ఉదయం ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్ పల్లి డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఏసిపి శ్రీనివాస రావుని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో శాంతి భద్రతలతో పాటు ల్యాండ్ ఆర్డర్ ను సక్రమంగా నిర్వహించి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలని సత్యం శివలింగం అభిప్రాయం వ్యక్తం ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ తదితరులు పాల్గొన్నారు.




## వద్దిరాజు రవిచంద్రని అభినందించిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నేతలు

**మరో ఉదయం ప్రతినిధి కూకట్పల్లి**

వద్దిరాజు రవిచంద్రని రాజ్యసభ బీఆర్ఎస్ అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన నేపథ్యంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను మున్నూరు కాపు సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఉదయం 11 గంటలకు తెలంగాణ రాష్ట్ర అసంబ్లీలో నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కాలనీ బంజారా హిల్స్ లోనీ వారి నివాసానికి వెళ్లి న రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాపట్ల మురళి, సహాయ కార్యదర్శి వాసాల వెంకటేశ్వర్లు, గ్రేటర్ హైదరాబాద్ యూత్ విభాగం అధ్యక్షులు దేశెట్టి శివ, పెద్దలు పొన్నం వెంకటేశ్వర్లు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.



## లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతోన్న ఈసి

### 3.40 లక్షల మంది కేంద్ర బలగాల మోహరింపు!

లోక్‌సభ ఎన్నికలు ముంచుకోస్తున్నాయి. మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కూడా అంతా సిద్ధమవుతోంది. లోక్‌సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరగబోతున్నాయి. దీంతో ఈ ఎన్నికలన్నింటికి కలిపి 3.40 లక్షల మంది సెంట్రల్ ఆర్మడ్ పోలీస్ ఫోర్స్(సీఏపీఎఫ్) బలగాలను మోహరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కలిపి 3400 కంపెనీలు(3.40 లక్షల సిబ్బంది) పారామిలిటరీ విభాగాలను మోహరించాలని కోరుతూ ఎన్నికల సంఘం పంపిన ప్రతిపాదనను పరిగణలోకి తీసుకున్న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సీఏపీఎఫ్‌ని మోహరించాలని నిర్ణయించుకుంది. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా చూసేందుకు కసరత్తు జరుగుతోంది.ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ కోసం గరిష్టంగా 920 %జూ్రాఖీ% కంపెనీలను కోరింది, జమ్మూ మరియు కాశ్మీర్‌లో 635 కంపెనీలు కావాలని ఈసీ కోరింది. ఛత్తీస్‌గఢ్ లో 360, బీహార్‌కి 295, యూపీకి 252 కంపెనీల బలగాలను కోరగా.. ఏపీ, పంజాబ్, జార?ండ్ రాష్ట్రాలకు ఒక్కొక్కటికి 250 కంపెనీలు, గుజరాత్, మణిపూర్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల్లో ఒక్కొక్కటికి 200 కంపెనీలు, ఒడిశాకు 175, అస్సాం, తెలంగానలకు 160 కంపెనీల చొప్పున, మహారాష్ట్రలో 150బీ మధ్యప్రదేశ్‌లో 113బీ త్రిపురలో 100బీ హర్యానాలో 95బీ అరుణాచల్ ప్రదేశ్‌లో 75బీ కర్ణాటక, ఉత్తరాఖండ్ మరియు ఢిల్లీలో ఒక్కొక్కరు 70బీ కేరళలో 66బీ లద్దాఖ్‌లో 57బీ హిమాచల్ ప్రదేశ్‌లో 55బీ నాగాలాండ్‌లో 48బీ మేఘాలయలో 45బీ సిక్కింలో 17బీ మిజోరంలో 15బీ దాద్రా మరియు నగర్ హవేలీలో 14బీ గోవాలో 12బీ చండీగఢ్‌లో 11బీ పుదుచ్చేరిలో 10బీ అండమాన్ మరియు నికోబార్‌లో ఐదు, లక్షద్వీప్‌కి మూడు కంపెనీలు కావాలని ఎన్నికల సంఘం కోరింది. లోక్‌సభలోని 543 స్థానాలకు ఏప్రిల్-మేలో ఎన్నికలు జరగనున్నాయి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎన్టీయూసీ నాయకులు భాస్కర్ రెడ్డి

**మరో ఉదయం ప్రతినిధి, శే రిలింగంపల్లి**


ఐఎన్టియుసి ఆల్ ఇండియా అధ్యక్షులు జి సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు ఈనెల 18వ తేదీన నగరంలో జరగనున్న నేపథ్యంలో ఐఎన్టీయూసీ నాయకులు భాస్కర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి జన్మదిన వేడుకలకు రావాల్సిందిగా మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రేవంత్ రెడ్డి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఘనంగా పర్వత్ నగర్ దుర్గా మల్లేశ్వరి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు...

**మరో ఉదయం ప్రతినిధి, కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పర్వత్ నగర్ ప్రాంతంలోని శ్రీ దుర్గా మల్లేశ్వరి దేవి ఆలయ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యవర్గం కొప్పిశెట్టి దినేష్ కుమార్ ని ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంట శ్రీనివాస్ గౌడ్, రేష్మ, సుంకన్న, రాము. తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థులకు అభినందనల వెల్లువ...

**మరో ఉదయం ప్రతినిధి కూకట్పల్లి**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన రేణుక చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ లకు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తెలంగాణ శాసన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపా దాస్ మున్షీలచేతుల మీదుగా రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన రేణుక చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మరో ఉదయం

# రేణుకా చౌదరి, అనిల్ యాదవ్‌లకు బీఫామ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి14

(మరో ఉదయం):

తెలంగాణ కాంగ్రెస్ నుంచి ఇద్దరు ప్రముఖులు రాజ్యాసభకు వెళుతున్నారు. మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి, సికింద్రాబాద్ %ణజజ% అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఇవాళ %దీ%-ఫామ్ అందుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వీరిద్దరికీ లాంఛనంగా బీ-ఫామ్‌లు అందించారు. కాంగ్రెస్‌కు సరిపడా సంఖ్యాబలం ఉండటంతో, రేణుకాచౌదరి-అనిల్ కుమార్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారు అయినట్లే. పార్టీకి చాలాకాలంగా చేసిన సేవలు, కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్‌గా ఉన్న గుర్తింపే రేణుకకు రాజ్యసభ అవకాశం రావడానికి కారణంగా తెలుస్తోంది. ఈసారి ఖమ్మం పార్లమెంట్‌కు పోటీ చేద్దామని రేణుకాచౌదరి అనుకున్నారు. అప్లికేషన్ కూడా పెట్టారు. జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న నేత, కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న రేణుక విషయంలో ఏం జరుగుతుంది అని అంతా ఆసక్తిగా చూస్తున్న వేళ.. ఆమెను పెద్దల సభకు పంపాలని పార్టీ నిర్ణయించింది. ఇక మరోనేత అనిల్ కుమార్ యాదవ్.. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు. ఎంతో కాలంగా అంజన్ కుటుంబానికి కాంగ్రెస్‌తో అనుబంధం ఉంది. యువనేతగా కాంగ్రెస్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు అనిల్. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు అవకాశం ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. యాదవ ఓటర్లను ఆకర్షించడమే టార్గెట్‌గా అనిల్‌కు రాజ్యసభ సీటు ఇచ్చింది కాంగ్రెస్ అధిష్టానం. ఇక రాజ్యసభకు రెండోస్సారి వెళుతున్నారు వద్దిరాజు రవిచంద్ర. పార్టీ అధినేత కేసీఆర్, రాజ్యసభ అభ్యర్థి అయిన వద్దిరాజుకు బీ-ఫామ్ అందించారు. బీ-ఫామ్ అందుకున్న వద్దిరాజు రవిచంద్రని- అసెంబ్లీ ప్రాంగణంలో కేటీఆర్, హరీష్‌రావు, కడియం శ్రీహరి తదితరులు అభినందించారు. వద్దిరాజు రవిచంద్ర ప్రముఖ వ్యాపారవేత్త. ఈ ఏడాది ఏప్రిల్ 9వ తేదీన రాజ్యసభ సభ్యుడిగా ఆయన పదవీ కాలం ముగియనుంది. వద్దిరాజు రవిచంద్రకు గాయత్రి రవిగా పిలుస్తారు. ఆయన తెలంగాణ గ్రానైట్ క్వారీ ఓనర్ల అసోసియేషన్ అధ్యక్షుడుగా ఉన్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన బలమైన నేత. 2018లో కాంగ్రెస్ నుంచి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టినా.. 2019లో %దీ=ా%లో చేరారు. 2022లో రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రెండోసారి ఆయనకు ఎంపీగా కొనసాగే అవకాశం వచ్చింది.

## ఆల్విన్ కాలనీ కార్మికుల ఇళ్లస్థలాల సమస్యను పరిష్కరించండి...

మరో ఉదయం ప్రతినిధి, శేరిలింగంపల్లి

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో సీఎం ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పూర్వ ఆల్విన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి భాస్కర్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు ఆర్డీ చంద్రశేఖర్, ఎరగాని నాగన్న గౌడ్ లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆల్విన్ కాలని భూముల విషయంలోగత కొన్ని సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్నటువంటి కార్మికుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రితో రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు డాక్టర్ జి సంజీవరెడ్డి ఫోన్లో సంభాషించి, ఆల్విన్ కార్మికుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. దానికి మంత్రి స్పందించి కార్మికుల యొక్క సమస్యల కోసం ఎల్లప్పుడూ మన ప్రభుత్వం వెన్నంటి ఉంటుందని తెలియజేసినారు. త్వరలో కాలుని కాలనీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సాయి శక్తుల కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఐఎన్టీయూసీ నాయకులు తెలియజేశారు.



## చదువుకున్నప్పుడే సమాజంలో గౌరవం ఉంటుంది.

### చదువుల బాట పట్టండి.

### సంత్ సేవాలాల్ మార్గంలో నడవండి...

### వి జగదీశ్వర్ గౌడ

మరో ఉదయం ప్రతినిధి, శేరి లింగంపల్లి


శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ బస్తీలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకల్లో శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి జగదీశ్వర్ గౌడ్ పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపేదల రాజ్యం రావాలని మీరు నినదించారు.మీ ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని,గెలుపోటములతో సంబంధం లేకుండా 70 రోజుల్లో ఏ ఒక్క రోజు కూడా మేం సెలవు తీసుకోలేదని, మీ కోసం, మీ అభ్యున్నతి కోసం కష్టపడే ప్రభుత్వం వచ్చిందనీ మీ అభివృద్ధి కోసం మా ప్రభుత్వం కృషి చేస్తుందని, కరెంటు, తాగునీరు ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావలని పేర్కొన్నారు. సేవాలాల్ జయంతిని ఆప్షనల్ హాలిడేగా ప్రభుత్వం నిర్ణయించిందని,సేవాలాల్ జయంతి ఉత్సవాలు జరిపేందుకు కోటి కాదు మరో కోటి జత చేసి రాష్ట్ర ప్రభుత్వం రూ.2కోట్లు విడుదల చేసిందని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని జగదీష్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్,నల్ల సంజీవ రెడ్డి,వీరేందర్ గౌడ్,మనెపల్లి సాంబశివరావు,కృష్ణ గౌడ్,తిరుపతి,అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్,శశి,దినేష్ తదితరులు పాల్గొన్నారు..



## చేనేతలకు ప్రధానమంత్రి ముద్ర రుణాలను ఇవ్వడానికి అంగీకరించిన కెనరా బ్యాంక్ మేనేజర్ మధుసూదన్ నాయుడు

యాడిమరో ఉదయం

యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం నందు జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ మమిళ్ళ నారాయణస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ నిలూరు రుసింగప్ప జాతి చేనేత ఐక్యవేదిక తాలూకా ప్రధాన కార్యదర్శి వేల్పుల మల్లికార్జున , యాడికి మండల కన్వీనర్ %ూ%. కోదండ మరియు చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ అధికారులు ప్రతిపాదించిన రుణాలు ఇవ్వాలని 183 మంది చేనేత కార్మికులకు పది రోజులు గడువు లోపల చేనేత ప్రధాన మంత్రి ముద్ర రుణాలు మంజూరు చేయాలని అదేవిధంగా గతంలో రుణాలు చెల్లించిన వారికి తిరిగి రుణాలు ఇవ్వాలని బ్యాంకు మేనేజర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అందుకు స్పందించిన కెనరా బ్యాంకు మేనేజర్ మధుసూదన్ నాయుడు ప్రస్తుతం చేనేత శాఖ అధికారులు పంపినటువంటి 183 మంది చేనేత కార్మికులకు సిబిల్ స్కోర్ ఆధారంగా రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. 183 మంది జాబితాలో ఉన్నటువంటి చేనేత కార్మికులు తమ ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ ,పాన్ కార్డ్ ,సెల్ నెంబర్ వేసి బ్యాంక్ సమయంలో మేనేజర్ గారిని సంప్రదించాలని తెలియజేయడం జరిగింది. వీలైనంత త్వరగా చేనేత ముద్రలు రుణాలను ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఇవ్వడానికి అంగీకరించినట్లు జాతీయ చేనేత రాష్ట్ర కన్వీనర్ నీలురు రుసింగప్పా, జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా కనివనర్ మామిళ్ల నారాయణస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, రంగస్వామి, హాజి పీర దాదాపు 20 మంది దాకా పాల్గొనడం జరిగింది.



## మహాలక్ష్మి దెబ్బకు మారుతున్న సిటీ బస్సుల సీటింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 15(మరో ఉదయం)ః

మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఒకప్పుడు రోజుకు 11లక్షల మంది ప్రయాణిస్తే.. ఇప్పుడు 18-20లక్షల వరకూ పెరిగారు. ఉదయం, సాయంత్రం కార్యాలయాలు, కళాశాలల సమయంలో సిటీ బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. సోమ, బుధవారం మరింత రద్దీగా మారిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో బస్సు నిండా సీట్లుంటే ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉండడం లేదని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ భావించింది. కొన్ని సీట్లు తొలగిస్తే మరింత మందికి చోటు దొరికే అవకాశం ఉంటుంది. బస్సు మధ్యలో ఉన్న ఆరు సీట్లు తొలగించి.. అదేస్థానంలో ఇరువైపులా మెట్రో రైలు మాదిరి సీటింగ్ వ్యవస్థ ఏర్పాటుచేస్తే మధ్యలో ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉంటుందని ఆర్టీసీ యోచించింది. ప్రయోగాత్మకంగా కొన్ని మార్గాల్లోని బస్సుల సీటింగ్ మార్చింది. ఇక్కట్లు తగ్గించేందుకు.. సిటీ బస్సుల్లో ప్రస్తుతం 44 సీట్లున్నాయి. 63 మంది ప్రయాణిస్తే 100శాతం ఆక్యుపెన్సీగా ఆర్టీసీ భావిస్తోంది. మహాలక్ష్మి అమలైనప్పటి నుంచి మహిళా ప్రయాణికులు రెండింతలయ్యారు. ఈ పరిస్థితుల్లో బస్సు ఎక్కడం, దిగడం గగనంగా మారుతోంది. కండక్టర్ టికెట్లు జారీ చేయడమూ ఇబ్బందిగా మారింది. ఏ ఒక్కరికి జీరో టిక్కెట్ జారీ చేయకపోయినా.. వారిపై చర్యలుంటున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారం సీటింగ్ వ్యవస్థను మార్చడమే అని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.



## గిన్నిస్‌లో యాదాద్రి జిల్లా వాసి ఘనత

యాదాద్రి, ఫిబ్రవరి 15(మరో ఉదయం)ః



పట్టుదలతో అనేక సాహస విన్యాసాలు చేస్తున్న గ్రామీణ వాసి ఏకంగా నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సొంతం చేసుకొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన పనికెర క్రాంతి(36) ఫిబ్రవరి 2 నుంచి 6 వరకు ఇటలీలోని మిలాన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రికార్డు సృష్టించారు. 8న న్యాయనిర్ణేతలు నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో విజయం సాధించినట్లు ప్రకటించి, ధ్రువపత్రాలను అందజేశారు. తిరుగుతున్న 35 టేబుల్ ఫ్యాన్లను 60 సెకన్లలో నాలుకతో ఆపడం గత రికార్డు కాగా క్రాంతి 57 ఫ్యాన్లు ఆపారు. గొంతులో కత్తులు దింపుకొని 1,696 కిలోల బరువును 5 మీటర్ల దూరం లాగడం ఇప్పటిదాకా ఉన్న రికార్డు కాగా క్రాంతి 1,944 కిలోల బరువును లాగి దానిని అధిగమించారు. 360 డిగ్రీల సెల్సియస్ వేడిలో మరుగుతున్న నూనెలో 12 చికెన్ ముక్కలను చేతితో బయటకు తీయడం ఇప్పటిదాకా ఉన్న రికార్డు. క్రాంతి అలా 17 చికెన్ ముక్కలను బయటకు తీశారు. ముక్కులో నాలుగు అంగుళాల మేకులు దించుకునే అంశంలో ఇప్పటిదాకా ఎలాంటి రికార్డూ లేదు. క్రాంతి 60 సెకన్లలో తన ముక్కు లోపలికి నాలుగు అంగుళాల 22 ఇనుప మేకులను రక్తపు చుక్క రాకుండా సుత్తితో కొట్టి లోపలికి దించుకొని రికార్డు సృష్టించారు. 'గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించాలన్న తపన నాకు ఎప్పటి నుంచో ఉంది.' అని క్రాంతి తెలిపారు.

## హత్య చేసి యూట్యూబ్ లో చూసి తప్పించుకునే ప్లాన్?

వరంగల్, ఫిబ్రవరి 15(మరో ఉదయం)ః



రెండు నెలల కిందట కాజీపేట రహమత్‌నగర్‌లో జరిగిన వృద్ధురాలు కన్నె విజయ (68) హత్యోదంతాన్ని పోలీసులు ఛేదించినట్లు తెలిసింది. హత్య కేసు నిందితులను గుర్తించినట్లు సమాచారం. స్థానికంగా నివాసం ఉంటున్న మహిళనే కన్నె విజయను హత్య చేసి, ఆధారాలు లభించకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది. యూట్యూబ్‌లో చూసి ఆధారాలు లభించకుండా చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. నిందితురాలి ఇంట్లో గుర్తించిన రక్తపు మరకల ఆధారంగా పోలీసులు కేసు ఛేదించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. గతేడాది డిసెంబరు 15న రహమత్‌నగర్‌కు చెందిన కన్నె విజయ హత్యకు గురైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో దర్యాప్తు సవాల్‌గా మారింది. కాజీపేట ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టి విజయ కుటుంబ సభ్యులను, కాలనీవాసులను, వలస కూలీలను విచారించారు. సుమారు కాల్ డేటా ద్వారా 60 వేల ఫోన్ కాల్స్‌ను పరిశీలించినా ఒక్క ఆధారం లభించలేదు. చివరికి హతురాలి ఇంటి సమీపంలో నివాసం ఉంటున్న ఓ మహిళ ఇంట్లో లభించిన రక్తపు మరకల ఆధారంగా విచారణ చేసి, ఆమెనే హత్య చేసినట్లు గుర్తించారని తెలిసింది. కన్నె విజయ కుటుంబ సభ్యురాలిపై సమీపంలో నివాసం ఉంటున్న మహిళ నిందలు వేయడంతో గొడవలు జరిగాయి. ఆమెతో పాటు మరో ఇద్దరితో విజయ ఘర్షణ పడ్డారు. మరుసటి రోజే విజయ హత్యకు గురయ్యారు. నిందలు వేసిన మహిళ తన ఇంట్లోనే విజయను తీవ్రంగా కొట్టి చంపి, ఆధారాలు లభించకుండా మృతదేహాన్ని నీళ్లతో కడిగి హతురాలి ఇంటి ముందు పడేసి కుటుంబ సభ్యులపై అనుమానం

## భూమి, నీటిని తల్లితో పోలుస్తాం..

### తెలంగాణ చిహ్నంలో రాచరికపు ఆనవాళ్లు ఏమున్నయ్..?

### ఓ ప్రొఫెసర్ తెలంగాణ తల్లి ప్రతిమను రూపొందించారు

### మండలిలో ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

హైదరాబాద్,ఫిబ్రవరి14(మరో ఉదయం):

తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో రాచరికపు ఆనవాళ్లు ఏమున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. శాసన మండలిలో గురువారం తెలంగాణ అధికార చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై గురువారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ కాకతీయ తోరణంలో ఏం రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. భూమి, నీటిని తల్లితో పోలుస్తాం.. అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో ఓ ప్రొఫెసర్ తెలంగాణ తల్లి ప్రతిమను రూపొందించారని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే ఓ సామాజికవర్గ దొరసాని గుర్తుకు వస్తుందని ప్రభుత్వ పెద్దలు చెప్పడం సమంజసం కాదన్నారు. మంత్రి శ్రీధర్ సమాధానమిస్తూ కాకతీయ తోరణం, తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని మార్పులు చేర్పులు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రజల సెంటిమెంట్‌ను గౌరవిస్తామన్నారు. కాకతీయులు, మొగల్ సామ్రాజ్యంలో మంచి, చెడు రెండు జరిగాయని.. చెడు మరోసారి జరుగకుండా చూస్తామన్నారు. ప్రభుత్వమే విగ్రహం తయారు చేయదని.. అన్ని వర్గాల అభిప్రాయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సింగిల్‌గా నిర్ణయం తీసుకోమన్నారు. విగ్రహం, చిహ్నం తయారీలో బీఆర్ఎస్ నేతల సలహాలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. కాకతీయ రాజులు తెలంగాణ సమాజానికి ఎంతో మంచి పనులు చేశారు. నిజాం రాజులు హైదరాబాద్ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని దేశపతి శ్రీనివాస్ చెప్పుకొచ్చారు. రాజీవ్ గాంధీ దేశం కోసం చేసిన సేవలపై గౌరవం ఉందని దేశపతి అన్నారు. జాతీయ నాయకుల పేర్లు అనేక వాటికీ పెట్టుకున్నామని.. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్‌కి పెట్టుకున్నామని.. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాల్సిన చోట రాజీవ్ విగ్రహం పెట్టడం సరికాదన్నారు. మాకు రాజీవ్ గాంధీ పట్ల మాకు గౌరవం ఉంది. దేశం కోసం అయినా చేసిన సేవలు పట్ల సదాభిప్రాయం ఉందని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు.

## బాధితులకు అండగా నిలిచేవే భరోసా కేంద్రాలు

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి

### దామోదర రాజనర్సింహ

మెదక్,ఫిబ్రవరి14(మరో ఉదయం):

మహిళలు, చిన్నారులు ఎలాంటి వేదనకు గురికాకుండా ప్రభుత్వ యంత్రాంగం మేమున్నామని తెలిపేది భరోసా కేంద్రమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ.2 కోట్లతో మెదక్ లో నిర్మించిన భరోసా కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుతో కలిసి ప్రారంభించారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. భరోసా కేంద్రం ముఖ్య ఉద్దేశం మహిళలు, పిల్లలపై ఎలాంటి లైంగిక దాడికి గురైనా తక్షణమే వారిని ఆదుకోవాలన్నారు. కౌన్సెలింగ్ ఇచ్చి కేసు రిజిస్టర్ చేసుకునీ వైద్యం అందించాలన్నారు. అలాగే కేసు నమోదు అయినప్పుడు ఆర్థిక సహాయం అందించాలని ఆయన పేర్కొన్నారు. చివరగా జడ్జి మెంట్ వచ్చినప్పుడు సంపూర్ణ ఆర్థిక మద్దతు ఇవ్వాలని చెప్పారు. 2022 ఆగస్టు నుంచి ఇప్పటివరకు 135 కేసులు నమోదు అయ్యాయని, వారికి సుమారు రూ.27 లక్షల పైచిలుకు ఆర్థిక సహాయం చేశామన్నారు. మహిళలు, పిల్లలు ఎలాంటి మానసిక వేదనకు గురికాకుండా కాపాడే విధంగా ఈ భరోసా సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. భరోసా కేంద్రాలు రాని జిల్లాలో త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.

## తిరుపతిలో ఏనుగుల బీభత్సం

### ఏనుగుల గుంపు దాడిలో

### రైతుకు తీవ్ర గాయాలు

తిరుపతి,ఫిబ్రవరి14(మరో ఉదయం):

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కంద్రిగ గ్రామంలో బుధవారం రాత్రి తన తోట వద్ద కాపలాగా ఉన్న రైతుకు అడవి ఏనుగుల గుంపు దాడిలో తీవ్ర గాయాలయ్యాయి. రైతు మనోహర్ రెడ్డిని ఇతర రైతులు రక్షించారు. అటవీ శాఖాధికారులకు సమాచారం అందించి తీవ్ర గాయాలపాలైన అతడిని చికిత్స నిమిత్తం తిరుపతిలోని రుయా ఆస్పత్రికి తరలించారు. రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతానికి సమీపంలో ఉన్న తన తోటలో రైతు ఉన్నాడు. అతని కుడి చేతికి ఫ్రాక్చర్ తో పాటు అనేక గాయాలయ్యాయి. రుయా ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు అటవీ శాఖ వర్గాలు తెలిపాయి. చిన్న రామాపురం గ్రామపంచాయతీలోని యామలపల్లి, కొంద్రెడ్డి ఖండ్రిగలోని ఎక్కువగా పండ్లతోటలను లక్ష్యంగా చేసుకుని గత 20 రోజులుగా సుమారు 17 అడవి ఏనుగుల గుంపు బీభత్సం సృష్టిస్తున్నట్లు రైతులు తెలిపారు. గత 20 రోజులుగా జంబోల మంద ఆహారం, నీటి కోసం జనావాసాల్లోకి వస్తూ అరటి, ఇతర తోటలు, రిజర్వు చేయబడిన అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉన్న మానవ నివాసాలను లక్ష్యంగా చేసుకుంది. గ్రామస్తులు పండ్లతోటలను సందర్శించి వ్యవసాయం చేయలేకపోతున్నారని, అడవి ఏనుగులను తిరిగి అడవుల్లోకి పంపించాలని రైతులు అటవీ శాఖను కోరారు. "ఏనుగుల దాడి గురించి మేం భయపడుతున్నాము. మా గ్రామాలకు సమీపంలోని ప్రాంతాల్లో ఏనుగల మంద తరచుగా పర్యటిస్తోంది" అని యామనపల్లికి చెందిన ఓ మహిళా రైతు ఆవేదన వ్యక్తం చేశారు. "నేను నా ఒక ఎకరం భూమిని పండ్లతోటను సాగు చేశాను. కానీ అది అడవి ఏనుగుల వల్ల దెబ్బతిన్నది" అని రైతులు చెబుతున్నారు. కాగా ఏపీలో చిత్తురు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఏనుగులు తరుచుగా జనవాసాల్లోకి వస్తూ స్థానికులను, రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అడవుల్లో వాటికి కావాల్సిన సౌకర్యాలు లేకపోవడమో, వేటగాళ్ల సమస్యతోనో కానీ తరుచుగా జనాల్లోకి వస్తున్నాయి. ఈ కారణంగా చేతికొచ్చే పంటలు సైతం దెబ్బతింటున్నాయి. రైతులు సైతం గాయాలపాలవుతున్నారు. అటవీ అధికారులు తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నా ఏనుగులు మాత్రం అటవీ ప్రాంతాలను దాటుకొని బయటకొస్తున్నాయి.



# సినిమా వార్తలు

## పరారీలో సీనియర్ నటి జయప్రద ముమ్మరంగా గాలిస్తున్న పోలీసులు

సీనియర్ నటి, రాజకీయ నాయకురాలు జయప్రద త్వరలో అరెస్ట్ అయ్యే అవకాశం ఉంది. రాంపూర్ పోలీసులు ఆమె కోసం గాలిస్తున్నారు. రాంపూర్ ప్రజా ప్రతినిధుల కోర్టు జయప్రదను అరెస్ట్ చేయాలని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు వెలువడిన రోజు నుంచి జయప్రద పరారీలో ఉన్నారు.కాగా, ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మాజీ ఎంపీని అరెస్టు చేసి ఫిబ్రవరి 27న కోర్టులో హాజరు పరచాలని సూప రింటెండెంట్ ఆఫ్ పోలీస్‌ను ఆదేశించారు. జయప్రదపై ఏడోసారి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు సీనియర్ ప్రాసిక్యూషన్ ఆఫీసర్ అమర్‌నాథ్ తివారీ తెలిపారు.

### జయప్రదపై వచ్చిన ఆరోపణలేంటి?

ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన రెండు కేసుల్లో జయప్రద 'పరారీ'లో ఉన్నట్లు సమాచారం. నిజానికి, జయప్రద 2019లో రాంపూర్ నుంచి బీజేపీ టికెట్‌పై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారు. ఎన్నికల సమయంలో నటి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఆరోపించారు. రెండు వేర్వేరు కేసులు నమోదు చేయబడ్డాయి. రాంపూర్ ఎంపీ ఎమ్మెల్యే కోర్టులో ఈ కేసులు నడుస్తున్నాయి. అయితే నిర్ణీత తేదీల్లో విచారణకు జయప్రద కోర్టుకు హాజరుకాలేదు. దీంతో ఆయనపై ఒకదాని తర్వాత ఒకటి నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ అయ్యాయి. ఈ నెల 27వ తేది లోగా అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచాల్సిందిగా న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.




## అనూహ్య మలుపులతో భామా కలాపం-2

ఆహా స్టూడియోస్‌తో కలిసి బాపినీడు, సుధీర్ ఈదర డ్రీమ్ ఫార్మర్స్ సంస్థ నిర్మించిన చిత్రం 'భామా కలాపం-2'. అగ్ర కథానాయిక ప్రియమణి ప్రధాన పాత్రలో నటించారు. సీరత్ కపూర్, శరణ్య, రఘు ముఖర్జీ, బ్రహ్మాజీ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. అభిమన్యు తడిమేటి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 16 నుంచి ప్రముఖ ఓటీటీ సంస్థ ఆహాలో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ బుధవారం మీడియాతో ముచ్చటించింది. హీరోయిన్ ప్రియమణి మాట్లాడుతూ.. "భామా కలాపం-2'లో అన్నీ డబుల్ ఉంటాయి. ఎక్కువ థ్రిల్స్, ట్విస్ట్‌లతో ఈ సినిమా కథ ఆసక్తికరంగా ఉంటుంది. మహిళ తలుచుకుంటే ఏదైనా సాధించగలదని ఈ చిత్రం ద్వారా తెలియజెప్పాం' అని చెప్పారు. 'నేను కాలేజీలో చదువుకుంటున్నప్పటి నుంచీ ప్రియమణి గారికి అభిమానిని. ఆమెతో వరుసగా రెండు సినిమాలు చేయడం ఆనందంగా ఉంది' అని దర్శకుడు అన్నారు.

## ఉత్తరాది బాక్సాఫీస్ పై తెలుగు చిత్రాల దండయాత్ర


చిన్న గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్, జాతీయ స్థాయిలో సంచలనాలు నమోదు చేస్తోంది. పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న టాప్ హీరోలు స్థాయిలో రేర్ రికార్డ్‌ను సెట్ చేసింది ఈ . దీంతో గతంలో ఇలాంటి రికార్డ్ క్రియేట్ చేసిన ల గురించి మాట్లాడుకుంటున్నారు ఫ్యాన్స్. సంక్రాంతి బరిలో బిగ్ కాంపిటీషన్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్. మా కు లాంగ్ రన్ ఉంటుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ ముందు నుంచే చెప్పారు. చిన్న గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్, జాతీయ స్థాయిలో సంచలనాలు నమోదు చేస్తోంది. పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న టాప్ హీరోలు స్థాయిలో రేర్ రికార్డ్‌ను సెట్ చేసింది ఈ . దీంతో గతంలో ఇలాంటి రికార్డ్ క్రియేట్ చేసిన ల గురించి మాట్లాడుకుంటున్నారు ఫ్యాన్స్. సంక్రాంతి బరిలో బిగ్ కాంపిటీషన్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్. మా కు లాంగ్ రన్ ఉంటుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ ముందు నుంచే చెప్పారు. ఇప్పుడు ఆ మాటలను నిజం చేస్తూ అన్ బిలీవబుల్ రికార్డ్స్ క్రియేట్ చేస్తోంది ఈ ఫాంటసీ డ్రామా.పాన్ ఇండియా రేంజ్‌లో రిలీజ్ అయిన హనుమాన్ 30 రోజుల్లో 300 కోట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. కేవలం హిందీలోనే 50 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. నార్త్ ఆడియన్స్‌కు కనెక్ట్ అయితే మన లకు ఏ రేంజ్ వసూళ్లు వస్తాయో మరోసారి ప్రూవ్ చేసింది హనుమాన్.బాహుబలి 2తో తెలుగు నార్త్‌లో సంచలనాలు నమోదు చేయటం మొదలైంది. బాహుబలి 2 బాలీవుడ్‌లో 50 కోట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. ఆ తరువాత సాహో, సలార్, ఆదిపురుష్ లాంటి లతో ప్రభాస్, నార్త్ బాక్సాఫీస్‌లోనూ బాద్‌షాగా అవతరించారు. ట్రిపులార్ తో మరోసారి బాహుబలి 2 మ్యాజిక్‌ను రిపీట్ చేశారు రాజమౌళి. పుష్పరాజ్‌గా నార్త్ ఆడియన్స్ ముందుకు వచ్చిన అల్లు అర్జున్ కూడా సోలోగా రికార్డ్ వసూళ్లతో సత్తా చాటారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న పుష్ప 2తో అంతకు మించి బిగ్ నెంబర్స్‌ను టార్గెట్ చేస్తున్నారు.




## షీనా బోరా మర్డర్ కేసు కథగా 'బరీడ్ ట్రూత్' .. నెట్ ఫ్లిక్స్ లో!

షీనా బోరా హత్యకేసు నేపథ్యంలో 'బరీడ్ ట్రూత్'
4 ఎపిసోడ్స్ గా నడిచే డాక్యు మెంటరీ సిరీస్
ఈ నెల 23వ తేదీ నుంచి స్ట్రీమింగ్
దర్శకత్వం వహించిన ఇరా బాహ్లా - షానా లెవీ

షీనా బోరా హత్యకేసు దేశవ్యాప్తంగా సంచలనాన్ని సృష్టించింది. 2012లో ఆమె హత్యకి గురైంది .. 2015లో ఈ విషయం బయటికి వచ్చింది. షీనా బోరా హత్యకేసులో ఆమె తల్లి ఇంద్రాణి ముఖర్జియా అరెస్టు కావడం గురించి దేశమంతా మాట్లాడుకుంది. ఈ హత్యకేసులోని మలుపులు పోలీస్ డిపార్టుమెంటును సైతం నివ్వెరపోయేలా చేశాయి. ఈ హత్య కేసు ముంబైలోని బోరా - ముఖర్జియా కుటుంబీకుల జీవితాలను మార్చేసింది. ఆ సంఘటన లన్నింటినీ కలుపుతూ, 'బరీడ్ ట్రూత్' అనే ఒక డాక్యుమెంటరీ సిరీస్ ను రూపొందించారు. ఇరా బాహ్లా - షానా లెవీ దర్శకత్వం వహించిన ఈ డాక్యు సిరీస్, 4 ఎపిసోడ్స్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. మేక్ మేక్ - ఇండియా టుడే వారు కలిసి ఈ సిరీస్ ను నిర్మించారు. ఈ నెల 23వ తేదీ నుంచి ఈ డాక్యు సిరీస్ 'నెట్ ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కానుంది. షీనా బోరా - ఇంద్రాణి ముఖర్జియా కుటుంబాల మధ్య అనుబంధాలు దెబ్బతినడం .. ఎవరి వ్యక్తిగత ఎజండాతో వారు ముందుకు వెళ్లడం .. హత్యకు దారితీసిన పరిస్థితులు ఈ సిరీస్ లో ఆవిష్కరించనున్నారు. కొన్ని ఒరిజినల్ వీడియో క్లిప్స్ కూడా ఈ సిరీస్ లో చోటుచేసుకోనున్నాయి.



Edited,printed,published and Owned by sredhar ,Kancham publication.D no.9/20a,main road.yadiki.515408, anantapuram.dist,RNI.Regn.no.Tel tel/2012/40975Email.maroudayamap@gmail.com